క్లుప్తంగా

వైద్య శిబిరాలను వినియోగించుకోవాలి



వైద్య శిబిరంలో మున్సిపల్ కమిషనర్ వెంకటయ్య తదితరులు

పరిగి: వైద్య శిబిరాలను ప్రతిఒక్కరూ సద్విని యోగం చేసుకోవాలని పరిగి మున్సిపల్ కమిషనర్ వెంకటయ్య సూచించారు. సోమవారం పట్టణ కేంద్రంలోని మున్సిపల్ కార్యాలయంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. మున్సిపల్ ప్రజలకు అన్ని రకాల సేవలను అందించేందుకు తాను కృషి చేస్తానన్నారు. ప్రజలు తమ వ్యక్తి గత ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించుకోవాలని చెప్పారు. కార్యక్రమంలో వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

బ్రహ్మోత్సవాలకు అంకురార్పణ



ఆలయంలో ఉత్సవాలు ప్రారంభిస్తున్న అర్చకులు

అనంతగిరి: వికారాబాద్ పట్టణంలోని శ్రీ వేంకటేశ్వరస్వామి ఆలయంలో నిర్వహించే బ్రహ్మోత్సవాలలో భాగంగా సోమవారం ధ్వజారోహనంతో ప్రారంభించారు. ఉదయం నుంచి స్వామివారికి ప్రత్యేక పూజలు అర్చనలు, అభిషేకాలు చేశారు. కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త లక్ష్మీనారాయణ, పలువురు పట్టణ ప్రముఖులు, భక్తులు పాల్గొన్నారు.

రోడ్డుపై గుంతల పూడ్చివేత



రోడ్డుపై గుంతలను పూడ్చివేయిస్తున్న యువజన సంఘం సభ్యులు, గ్రామస్తులు

షాబాద్: గ్రామస్తుల సహకారంతో రోడ్డుపై ఏర్పడిన భారీ గుంతలను పూడ్చి వేయించామని సాయిచైతన్య యువజన సంఘం అధ్యక్షుడు ఎండీ ఇనాయత్ పేర్కొన్నారు. సోమవారం మండల పరిధిలోని అంతారం నుంచి బోడంపహాడ్ వరకు గల రోడ్డుపై పడిన గుంతలను మట్టి పోసి పూడ్చివేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్రామస్తులందరి భాగస్వామ్యంతో సుమారు రూ.లక్ష వరకు ఖర్చు చేశామని తెలిపారు. స్థానిక ఎమ్మెల్యేకు ఈ రోడ్డు మరమ్మతుల విషయమై ఎన్నిసార్లు చెప్పినా పట్టించుకోవడం లేదన్నారు. అధికారులు, నాయకులు ఎవరు స్పందించకపోవడంతో రోడ్డుకు మరమ్మతులు చేయించేందుకు గ్రామస్తుల సహకారంతో ముందుకొచ్చామన్నారు. కార్యక్రమంలో గ్రామస్తులు ఆనంద్, నర్సింహ, భీమయ్య, అంజయ్య, నరేశ్, రాజు, వెంకటేశ్, సుదర్శన్ రెడ్డి, రఘునాథ్‌రెడ్డి, శ్రీనివాస్, బందీశ్వర్, రాఘవేందర్, గ్రామస్తులు ఉన్నారు.

ఎంపీ నిధులతోనే పల్లెలు అభివృద్ధి

మాజీ ఎమ్మెల్యే కేఎస్ రత్నం



సీసీరోడ్డు పనులను ప్రారంభిస్తున్న మాజీ ఎమ్మెల్యే రత్నం, నాయకులు

చేవెళ్ల: నియోజకవర్గ అభివృద్ధికి ఎంపీ కొండా విశ్వేశ్వర్‌రెడ్డి ఎంతో కృషి చేస్తున్నారని చేవెళ్ల మాజీ ఎమ్మెల్యే కేఎస్ రత్నం అన్నారు. మండలంలోని నాంచేరిలో సోమవారం రూ.5 లక్షల ఎంపీ నిధులతో సీసీరోడ్డు పనులను స్థానిక నాయకులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్రామాల అభివృద్ధికి కేంద్ర సహకారమే ఎక్కువగా ఉందన్నారు. కేంద్ర ప్రభుత్వం దేశంలోని అన్ని గ్రామాలను అభివృద్ధి చేయాలనే లక్ష్యంతో ఉందని, ఇందులో భాగంగానే గతంలో ఎవరూ చేయని విధంగా ఎంపీ కొండా విశ్వేశ్వర్‌రెడ్డి నియోజకవర్గంలోని గ్రామాల అభివృద్ధికి ఎంపీ నిధులను భారీగా తీసుకొచ్చినట్లు తెలిపారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం నుంచి ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం వరకు గ్రామాల అభివృద్ధికి పెద్ద మొత్తంలో కేంద్రం నుంచి నిధులు వచ్చాయన్నారు. రెండేళ్లు దాటినా కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయటంలో పూర్తిగా విఫలమైందన్నారు. ప్రజలు బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలను నమ్మే పరిస్థితి లేదన్నారు. కార్యక్రమంలో నాయకులు, గ్రామస్తులు ఉన్నారు.



పర్సాపూర్ వద్ద తాత్కాలిక రోడ్డులో దిగబడిన లారీలు



వర్షం కురవడంతో రోడ్డు దుస్థితి

పనులు జాప్యం | వాహనదారులకు శాపం

- నత్తనడకన మహబూబ్‌నగర్–చించోలి హైవే పనులు
- తాత్కాలిక రోడ్డులో ఇరుక్కుపోతున్న వాహనాలు
- తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న స్థానికులు

దుద్యాల్: నత్తతో పోటీ పడుతున్న పనులతో కొడంగల్ నియోజకవర్గ ప్రజలు తీవ్ర అవస్థలు ఎదుర్కొంటున్నారు. మహబూబ్‌నగర్ నుంచి చించోలి వరకు చేపట్టిన జాతీయ రహదారి నిర్మాణ పనుల్లో జాప్యం కారణంగా దుద్యాల్ మండల పరిధిలో రాకపోకలకు అంతరాయం ఏర్పడుతోంది. హస్నాబాద్ గేట్, కొడంగల్ మండలంలోని పర్సాపూర్ సమీపంలో రోడ్డు పనులు సాగుతున్నాయి. త్వరితగతిన పూర్తి చేయకపోవడంతో తాత్కాలిక రోడ్డుపై వెళ్లేటప్పుడు వాహనాలు ఇరుక్కు పోతున్నాయి. దీనికి తోడు ఇటీవల దంచి కొడుతున్న వర్షాలకు వాహనదారుల వెతలు అధికమయ్యాయి. బురదదారిలో తీవ్ర అవస్థలు పడుతున్నారు.

ఆర్టీసీ బస్సుల దారి మళ్లింపు

పర్సాపూర్ సమీపంలో లారీలు నిత్యం దిగబడుతూ గంటల కొద్దీ ట్రాఫిక్ సమస్య ఉత్పన్నమవుతోంది. రాత్రి వేళలో వాహనం దిగబడితే తెల్లవారే వరకు అక్కడే నిరీక్షించాల్సి వస్తుందని చోదకులు వాపోతున్నారు. ఒక్కో రోజు ఉదయం నుంచి సాయంత్ర వరకు ఏకంగా మూడు లారీలు సైతం దిగబడిన సందర్భాలున్నాయి. తాండూరు నుంచి కొడంగల్, కోస్గి, మహబూబ్‌నగర్ మీదుగా నిత్యం శ్రీశైలం మల్లికార్జున స్వామి దేవాలయానికి నిత్యం ఆరు బస్సులు రాకపోకలు సాగిస్తుంటాయి. ఈ బస్సులు కొడంగల్, పర్సాపూర్, హస్నాబాద్ మీదుగా వెళ్తుంటాయి. పర్సాపూర్ దగ్గర నెలకొన్న సమస్యతో గత రెండు రోజులుగా బస్సులు దారి మళ్లించారు. తాండూరు నుంచి కొడంగల్ మీదుగా చిలుముల్ మైల్వార్, హకీంపేట్ మీదుగా కోస్గికి చేరుకుంటున్నాయి.

నాపరాతి పరిశ్రమకు సహకరించండి

తాండూరు: స్టోన్, క్వారీ మర్చంట్ తాండూరు అసోసియేషన్ ప్రతినిధులు సోమవారం శాసన మండలి చీఫ్ విప్ పట్నం మహేందర్‌రెడ్డి, తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్‌రెడ్డిలను మర్యాదపూర్వకంగా కలిశారు. ఇటీవల స్టోన్ మర్చంట్, క్వారీ ఓనర్స్ అసోసియేషన్‌లకు నూతన కార్యవర్గం ఎన్నికైంది. ఈ సందర్భంగా ప్రతినిధులు పట్నం మహేందర్‌రెడ్డి, ఎమ్మెల్యే మనోహర్ రెడ్డిలను వేర్వేరుగా నగరంలో కలిసి సన్మానించారు. నాపరాతి పరిశ్రమ ఎదుర్కొంటున్న పలు సమస్యలను వారి దృష్టికి తీసుకెళ్లారు. అలాగే పరిశ్రమ అభివృద్ధికి సహకరించాలని విజ్ఞప్తి చేశారు. రాయల్టీ ఫీజు తగ్గించాలని కోరారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షులు అబ్దుల్ రవూఫ్, నయీం(అప్పు) ప్రతినిధులు జుబేర్‌లాల, హబీబ్‌లాల, మురళీధర్ తదితరులు పాల్గొన్నారు.



అసోసియేషన్ ప్రతినిధులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే బీఎంఆర్

స్కావెంజర్ల సమస్యలు తీర్చాలని వినతి



అడిషనల్ కలెక్టర్‌కు వినతిపత్రం అందజేస్తున్న స్కావెంజర్లు

దౌల్తాబాద్: మండలంలో ప్రభుత్వ పాఠశాలల్లో పనిచేస్తున్న స్కావెంజర్ల సమస్యలు పరిష్కరించాలని సీఐటీయూ ఆధ్వర్యంలో సోమవారం అడిషనల్ కలెక్టర్ లింగ్యానాయక్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు బుస్స చంద్రయ్య మాట్లాడుతూ.. స్కావెంజర్లకు ఏడాదికాలంగా వేతనాలు లేక చాలా ఇబ్బందులు పడుతున్నారన్నారు. కనీసం పండుగ పూటకైనా వేతనాలు అందించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. అలాగే స్కావెంజర్లకు సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని ఉద్యోగ భద్రత కల్పించాలని కోరారు. ఇదివరకే జిల్లా కలెక్టరుకు సమస్య వివరించామని తెలిపారు. అనంతరం డీఈఓ రేణుకాదేవికి వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో స్కావెంజర్లు అజీం, వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

మహనీయులను గౌరవించుకోవాలి

కుల్కచర్ల: భారతదేశ కీర్తిని ప్రపంచానికి చాటి చెప్పిన గొప్ప నేత ప్రధాని నరేంద్ర మోదీ అని కేంద్ర టెలికాం అడ్వైజరీ కమిటీ సభ్యుడు ఘణపురం వెంకటయ్య, బీజేపీ మండల అధ్యక్షుడు వెంకటయ్య ముదిరాజ్ అన్నారు. సోమవారం స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమంలో భాగంగా మండల కేంద్రంలో ఉన్న మహనీయుల విగ్రహాలను శుభ్రం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మహనీయులను గౌరవించుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. దేశ ప్రగతి మోదీ నాయకత్వంలోనే సాధ్యమన్నారు. కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యుడు మైపాల్, నాయకులు ఆంజనేయులు, వెంకటయ్య, మహేశ్, గోపాల్, శ్రీశైలం, ప్రవీణ్, రాంచంద్రయ్య, శివ తదితరులు పాల్గొన్నారు.



అంబేడ్కర్ విగ్రహాన్ని శుభ్రం చేస్తున్న బీజేపీ నాయకులు

తాగునీటి సమస్య పరిష్కారానికి కృషి



బోరుమోటార్‌ను ప్రారంభించిన ఎంపీటీసీ మాజీ సభ్యుడు చెన్నయ్య, నాయకులు

షాబాద్: తాగునీటి సమస్యలను పరిష్కరించేందుకు తనవంతు కృషి చేస్తానని ఎంపీటీసీ మాజీ సభ్యుడు కుమ్మరి చెన్నయ్య అన్నారు. సోమవారం మండల పరిధిలోని ముద్దెంగూడలో ఉన్న రెండు బోరు మోటార్లు పనిచేయకపోవడంతో ప్రజలకు తాగునీటికి ఇబ్బందులు పడుతున్నారు. ప్రజల సమస్యపై స్పందించిన ఆయన రూ.60 వేలు ఖర్చుచేసి రెండు మోటార్లుకు మరమ్మతులు చేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్రామ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానన్నారు. గ్రామంలో ఎలాంటి సమస్యలు ఉన్నా పరిష్కరించడానికి ముందుకు వస్తామన్నారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కుర్వ జయమ్మ, పంచాయతీ కార్యదర్శి శోభ, నాయకులు పాపిరెడ్డి, శ్రీను, ప్రభాకర్, సాయి, కృష్ణారెడ్డి, గ్రామస్తులు తదితరులు ఉన్నారు.



తాండూరు టౌన్: సాయిపూర్‌లో బతుకమ్మ ఆడుతున్న మహిళలు

ఘనంగా బతుకమ్మ సంబరాలు

తాండూరు టౌన్: రాష్ట్ర పండుగ బతుకమ్మ పండుగను పురస్కరించుకుని పట్టణంలోని సాయిపూర్ నాగుల ఎల్లవ్వ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో 11వ వార్డు మాజీ కౌన్సిలర్ నీరజాబాల్‌రెడ్డి సౌజన్యంతో సోమవారం బతుకమ్మ సంబరాలు నిర్వహించారు. మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని బతుకమ్మ ఆటాపాటలతో అలరించారు.

మున్సిపల్ కార్యాలయ సిబ్బంది

పరిగి: పట్టణ కేంద్రంతో పాటు ఆయ గ్రామాల్లో సోమవారం బతుకమ్మ సంబరాలను ఘనంగా నిర్వహించారు. మున్సిపల్ కార్యాలయంలో నవరాత్రుల్లో భాగంగా మున్సిపల్ సిబ్బంది బతుకమ్మ సంబరాలను జరుపుకొన్నారు. కార్యక్రమంలో కాలనీ మహిళలు తదితరులు పాల్గొన్నారు.



పరిగి: బతుకమ్మ సంబరాల్లో మున్సిపల్ కమిషనర్ వెంకటయ్య, సిబ్బంది

దసరా ఉత్సవాల నిర్వహణకు సమావేశం

ధారూరు: దసరా ఉత్సవాల నిర్వహణకు సోమవారం ధారూరు శ్రీవీరభద్రేశ్వరస్వామి దేవాలయంలో సమావేశం నిర్వహించారు. గ్రామ పెద్దలు, యువకులు కలిసి లంకా దహన కార్యక్రమాన్ని నిర్వహించాలని తీర్మానించారు. ఈ ఉత్సవాలకు అందరూ సహకరించాలని గ్రామస్తులు కోరారు. కార్యక్రమంలో ఏఎంసీ మాజీ వైస్ చైర్మన్ అశోక్, మాజీ సర్పంచ్ చంద్రమౌళి, ఉత్సవ కమిటీ సభ్యులు మల్లేశ్, మహేశ్, శశాంక్ తదితరులు పాల్గొన్నారు.

అయ్యప్పస్వామి ఆలయానికి విరాళం

కొడంగల్: పట్టణ శివారులో నిర్మిస్తున్న శ్రీధర్మశాస్త్ర అయ్యప్పస్వామి ఆలయ నిర్మాణానికి దుద్యాల మండలం హకీంపేట గ్రామానికి చెందిన రాకేం మల్లికార్జున్ దంపతులు(ఎన్ఆర్ఐ, అమెరికా) రూ.3 లక్షల విరాళం ఇచ్చినట్లు కమిటీ సభ్యులు డాక్టర్ రవీంద్ర యాదవ్, పి.శ్రీనివాస్‌గౌడ్, ఉమాపతి, కానుకుర్తి నర్సిరెడ్డి తెలిపారు. అమెరికాలో స్థిరపడిన మల్లికార్జున్ దంపతులు ఆలయ నిర్మాణానికి సహకారం అందిస్తున్నారని సోమవారం చెప్పారు. కొడంగల్ శివారులో బీజాపూర్–హైదరాబాద్ జాతీయ రహదారి పక్కన అయ్యప్ప స్వామి ఆలయాన్ని నిర్మిస్తున్నారు. వందలాది మంది దాతల సహకారంతో ఆలయ నిర్మాణం సాగుతోంది. ఈ పవిత్ర కార్యంలో భాగస్వాములు కావాలని ఆలయ నిర్మాణ కమిటీ సభ్యులు కోరారు.

పీహెచ్‌సీలో స్వస్త్ నారీ సశక్త్ పరివార్



ధారూరు: పీహెచ్‌సీలో వైద్యం కోసం పేర్లు నమోదు చేసుకుంటున్న ప్రజలు

ధారూరు: మండల పరిధిలోని నాగసమందర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సోమవారం డాక్టర్ జ్యోతి ఆధ్వర్యంలో మెగా వైద్య శిబిరం నిర్వహించారు. స్వస్త్ నారీ సశక్త్ పరివార్ అభియాన్‌లో భాగంగా మానసిక వ్యాధులు, అధిక రక్తపోటు, మధుమేహం, క్యాన్సర్, గర్భకోశ వ్యాధులు, ఎముకల వ్యాధులు, కన్ను, చెవి, ముక్కు, గొంతు, చర్మ సంబంధిత వ్యాధులకు పరీక్షలు చేశారు. అనంతరం ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఇందులో 64 మంది పురుషులు, 125 మంది స్త్రీలు చికిత్సలు చేయించుకున్నారు.

దోమలో..

దోమ: ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని మండల వైద్యాధికారి రజిత పేర్కొన్నారు. సోమవారం మండల కేంద్రంలో స్వస్త్ నారీ స్వశక్తి పరివార్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా మెగా వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఆయా గ్రామాల నుంచి దాదాపు 230 మంది ప్రజలు పరీక్షలు చేయించుకున్నారు. కార్యక్రమంలో వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

పీఏసీఎస్ అవకతవకలపై విచారణ చేయండి

యాలాల: పీఏసీఎస్ రైస్ మిల్, గోదాం నిర్మాణ వ్యయాలపై అవకతవకలు జరిగాయని, ఈ విషయంలో వెంటనే విచారణ జరిపించాలని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు రవీందర్‌రెడ్డి డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం సాయంత్రం కలెక్టర్ ప్రతీక్‌జైన్‌ను కలిసి వినతిపత్రం అందించారు. సొసైటీ రైస్‌మిల్ మిషనరీ కొనుగోలుకు పాలకవర్గం ముందస్తుగా కాంట్రాక్టర్‌కు బిల్లులు చెల్లించారన్నారు. ఈ విషయంలో నిజానిజాలు నిగ్గు తేల్చి ప్రజాధనం దుర్వినియోగం కాకుండా చూడాలని కోరారు.

రేపు కోట్‌పల్లిలో వైద్య శిబిరం

బంట్వారం: స్వస్త్ నారీ స్వశక్త్ పరివార్ అభియాన్‌లో భాగంగా మెగా వైద్య శిబిరాన్ని 24వ తేదీన కోట్‌పల్లి పీహెచ్‌సీలో నిర్వహిస్తున్నట్లు మెడికల్ ఆఫీసర్ మేఘన సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు. నగరం నుంచి 9 డిపార్ట్‌మెంట్లకు చెందిన వైద్య నిపుణులు వస్తారన్నారు.

యూరియా పంపిణీ

కందుకూరు: మండల కేంద్రంతో పాటు రాచులూరులో సోమవారం రైతులకు యూరియా పంపిణీ చేశారు. కందుకూరు పీఏసీఎస్‌కు 450 బస్తాలు, రాచులూరుకు 450 బస్తాలు రాగా ఒక్కో రైతుకు రెండు బస్తాలు అందజేశారు.





దౌల్తాబాద్: బాలంపేటలో దుర్గామాతకు ప్రత్యేక పూజలు

పోలేపల్లిలో ప్రత్యేక హోమం

దుద్యాల్: శరన్నవరాత్రులను పురస్కరించుకొని మండల పరిధిలోని పోలేపల్లి రేణుకా ఎల్లమ్మ దేవాలయంలో సోమవారం ప్రత్యేక హోమం నిర్వహించారు. మొదటిరోజు అమ్మవారు బాల త్రిపుర సుందరీదేవిగా దర్శనమిచ్చినట్లు ఈఓ రాజేందర్‌రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా చాలామంది భక్తులు దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం తీర్థ ప్రసాదాలు అందజేశారు.



అలంకరణలో అమ్మవారు

వైభవంగా నవరాత్రులు ప్రారంభం

దసరా పురస్కరించుకొని దేవీ నవరాత్రోత్సవాలు సోమవారం నుంచి అట్టహాసంగా ప్రారంభమయ్యాయి. జిల్లా వ్యాప్తంగా వికారాబాద్, తాండూరు, పరిగి, కొడంగల్ నియోజకవర్గాల్లోని పలు ఆలయాలు, కూడళ్లలో ఏర్పాటు చేసిన మండపాల్లో దుర్గామాతను ప్రతిష్ఠించి మొదటిరోజు పూజలు చేశారు. అమ్మవారు బాలా త్రిపురసుందరీ దేవిగా దర్శనమిచ్చారు. కుంకుమార్చన, పుష్పాభిషేకం, వస్త్రాలంకారణ తదితర కార్యక్రమాలను భక్తులు నిర్వహించారు.

– సాక్షి, నెట్‌వర్క్



తాండూరు: నగరేశ్వర ఆలయంలో ప్రత్యేక పూజలు చేస్తున్న పట్నం సునితారెడ్డి



కుల్కచర్ల: పాంబండపై అమ్మవారికి పూజలు నిర్వహిస్తున్న భక్తులు



తాండూరు టౌన్ : సాయిపూర్ బోనమ్మ ఆలయంలో పూజలు చేస్తున్న ఏఎంసీ చైర్మన్ బాల్‌రెడ్డి దంపతులు



దోమలో దుర్గామాత విగ్రహాన్ని ఊరేగింపుగా తీసుకువస్తున్న గ్రామస్తులు

సాక్షి
మీరు వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు, శ్రద్ధాంజలి, వర్ధంతి, జయంతి, వ్యాపార, ఉద్యోగ ప్రకటనలు, నోటీసులు, బహిరంగ ప్రకటనలు మొదలగు అన్ని రకాల ప్రకటనలు సాక్షి దినపత్రిక కొరకు సంప్రదించండి.
వెంకటరమణ-9912220528
Md. జకీర్-9705188854